దివాస్వప్నం:

# హిందూమహమ్మదీయ సమ్మేళనం

శ్రీమతి బులుసు ప్రకాశమ్మ

"సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి" అవధాన్లుగారి ప్రాతః సంధ్యావందనములో ఈ ముక్కలు పలుకుతూండడమూ నేను నిద్దర లేస్తూండడమూ రోజూ మామూలు. అవధాన్లుగారు మా ఇంటిపక్క వాటాలో కాపురమున్న చక్కని సనాతన శిష్టాచార సంపన్న గృహస్థు. ఆరు యేళ్ళు యెనిమిది కూడా దాటిపోయింది. అవధాన్లుగారి ఇంట్లోంచి సంధ్యావందన సందడులుగాని, వైశ్య దేవ స్వాహాలుగాని వినపడడం లేదు. ఏదో చాలా గొడవగా మాత్రం వుంది. మధ్యమధ్య ఈమాటలు వినబడ్డాయి. తలో గొంతుకతోటీ.

"ఏమిటి బాధ నీకు?"

"ఎప్పటినుంచి? ఎంత సేపటినుంచి?"

"గట్టిగా జాపిమాడు వస్తుందేమో"

"ఏం పాపమర్రా"

"మనసులో ఏవుందో రాశేనా ఇస్తావంటే చదువేనా రాదాయిరి"

"తీర్థమేనా పోద్దామంటే మొదలు నోరే పెగలక పోయె—" అది అవధాన్లగారి గొంతుక.

"ఏదో అంకిలి పెట్టేమో నర్రా"

"ఏం మొక్కుకొని మరిచిపోయావో జ్ఞాపకం తెచ్చుగో"

"కొండెక్కుతానని ముడుపు గట్టుగో—

"వాళ్ళింటో ఇల్లాగే—" సత్యన్నారాయణ వ్రతం.

"సయ్యదేబాజీ చాలా మహిమ—"


"లక్ష్మిదేవమ్మగారి గొంతుగమాత్రం వీట్లలో లేదు. సంగతేమిటో అమ్మని అడుగుదామనుకుంటూనే, స్కూలుకి టైమైపోవడంచేత స్కూలుకెళ్ళిపోయాను.

౨

డిశెంబరు 26-వ తేదీ. పీర్లపండుగ ఎనిమిదో రోజు. గుండాలలో మంటలు పొడుగాటి కొనలతో అటూ ఇటూ వూగుతూ, చూడడానికి అందర్నీ రమ్మని పిలుస్తున్నాయి. ముసలిసాయిబు చలిలో గోడవారకూచుని తూతుతుతూ తుతుతూ-అంటూ గుండెల్లోంచి దేన్నో పీకుతున్నట్టు పాడుతున్నాడు సన్నాయి. రాత్రి పన్నెండు గంటలకి పీర్లు గుండానబడతాయి. దుకాణాలూ, బొమ్మలూ, స్త్రీలూ, పురుషులూ, హిందువులూ, మహమ్మదీయులూ, పూర్వసువాసినులూ, ఒ హా రే మి టి? ఊరంతా అక్కడేవుంది. పంజాదగ్గర పైగంబరు బెల్లబ్బూంది ఆరగించేవారు కొందరు-కుంపట్లోని బూది పులుముకునీవారు కొందరూ-బిడ్డల్ని ముసలి సాయిబు చేతికిచ్చి ఆశీర్వాదం పొందేవారు కొందరు. నిమ్మకాయలకోసం కాళ్ళావేళ్ళా పడేవారు పడుతున్నారు. పంజాదగ్గర నిమ్మకాయలు తింటే పిల్లలులేనివాళ్లకి పిల్లలు పుడతారట...

పంజాకు పక్కగా చలిలో ముడుచుగు కూచున్న ఓ ముసలి సాయిబుకు దగ్గరగా నిలబడి ఓ అరడజను ముసలమ్మలు మహమ్మదీయ పూజావిధాన మహాత్మ్యాన్ని పీర్ల పంజాల ప్రాచీన వైభవాల్ని మధ్యమధ్య సాయిబు నడిగి తెలుసుగుంటూ చెప్పు గోడంలో ఉక్కిరి బిక్కిరై పోతున్నారు.

ఇంతలో దూరాన్నించి వస్తోంది ఓ పెద్ద వూరేగింపు. నాకళ్లను నేను నమ్మాలో లేదో తోచ లేదు. అవధాన్లుగారూ, భార్యలక్ష్మిదేవమ్మగారూ, ముగ్గురు కొడుకులూ, చిన్న కూతురూ, ఆరేసిన పట్టువస్త్రాలు కట్టుగుని, పట్టెడేసి విభూతి పెండె కట్లతో నుదుట రూపాయంత కుంకంబొట్టుతో శివాలయంమీద ఎత్తిన పీర్లజండాలలాగ చేతుల్లో తెల్లటి వెండి పీర్లు పట్టుగుని ఊగుతూ 'హస్సేను హుస్సేను'అంటూ సాంబ్రాణిపొగలు వేసుగుంటూ బుట్టెడు బూంది వెంటబెట్టుగుని వస్తున్నాడు పంజాదగ్గరికి. నుంచున్నచోటే నుంచున్నాను; కాలుకదల్లేదు; బుద్ధి చలించలేదు; చూస్తున్నాను ఆ మహాదృశ్యం. అవధాన్లుగారూ భార్యా తాము తెచ్చిన పీర్లు అక్కడ పెట్టారు. బూందీ,


వానిదగ్గర బ్లేడులు వున్న
ప్పటికీ కంట్రోలు ధరలకు
అమ్మ
నంటున్నాడు
మేము వెంటనే
దర్యాప్తు చేస్తాము
దొంగవర్తక
వినాశనానికి
అతడు
సహాయపడుతున్నాడు
దేశీయ యుద్ధరంగ ప్రచురణ

పళ్ళూ అగరువత్తులూ అందించారు. అల్లా ప్రసా దించిన అర్థ వాటా బూందీ అందరికీ పంచిపెట్టి తాముకూడా అక్కడే ఆరగించారు.

“ఇదుగో మీరాపక్కగా నుంచోండి మే మిక్కడ గోడవార నుంచుంటాం. పిల్లలు గుండం తొక్కడం చూడాలని సరదా పడుతున్నారు మన సరళికూడా ఇక్కడేవుంది భయంలేదు” అంది లక్ష్మీదేవమ్మ నన్ను అవధాన్లుగారికి చూపుతూ.

“మీ కేనా పిన్నిగారూ? ఇదంతా ఏమిటి?” అన్నాను అనీ అననట్టు ఆశ్చర్యం ప్రకటిస్తూ.

“ఇదుగో అమ్మాయీ ఒనాడే వెందనుకున్నావు రోజులాగానే లేచాను. ఏదో చెప్పబోయాను వారితో, మాటరాదు. నోరు పెగలందే! ఏమిటిరా నారాయణమూర్తీ అనుకుంటూ ఎన్ని తిప్పలో పడ్డాం ఎన్ని ముడుపులో కట్టాం. చివరకి తిరపతి కొండకూడా ఎక్కుతానన్నాం. ఊహు మాట రాందే!”

“చివరికి పీర్లపట్టుగు ఊరేగుతామన్నారా” అన్నాను నవ్వుతూ.

“తప్పుతప్పు లెంపలేసుకో. ఏపుట్టలో ఏపా ముందో చెప్పలేం. కాని చివరికి నువ్వన్నమాటే. పీర్లపండుగ నాలుగోరోజు ఆవేళ. మన చిన్న బాబు ఎవర్నైనా చూచాడో లేక తనకేతోచిందో పంజాకి పడిపీర్లిస్తాం అమ్మకి మాటొస్తే అనుకు న్నాట్ట. తక్కున మాటొచ్చింది. పొంగిపోతూ వచ్చి చెప్పాడు తన ప్రతాపం.”

“బాబుగారు చాలా గాభరాపడి ఉంటారు. తన్నారా వాణ్ణి అపశకంగా.”

“ఆయనా? మీబాబుగార్నెరగవు గనకనా? ‘అల్లా ఏమిటి? అచ్యుతుడేమిటి? అంతా ఆ పరమా త్ముడే ఈ పేర్లూ భేధాలూమధ్య తెచ్చిపెట్టినవాళ్లం మనం పెడదాం తప్పకండా పంజా,’ కన్నారు.”

“మరి తులశెమ్మలో నీళ్లోయ్యందే అన్నం తినరు గదా మీరెల్లా సరిపెట్టుకున్నారండీ”

“తప్పేవుందమ్మాయీ! ఇందులో వప్పుకోక పోవడానికి! వాళ్ళూ స్నానాలు చేస్తున్నారు. ఉపోషం, ధూపం నైవేద్యం అన్నీ మనాచారాలే ఆ హుస్సేను కథకూడా అచ్చు మన పాండవుల కథలాగే ఉంది” అంటూ అదేధోరణిలో చెప్పుగు పోతోంది.

కణకణ లాడిపోతున్నాయి గుండంలో నిప్పులు. యుద్ధంలో మృతిపొందిన మహావీరుల పూజ అది. మహమ్మదీయుల్లో చనిపోయినవారికి చేసేది సమాధి.

హిందువులకు చేసేది దహనసంస్కారము. పీర్లను పట్టుగుని నిప్పులు తొక్కడం ఒకవిధంగా హిందూత్వాన్నే సూచిస్తోంది. ఈ ఆచారంలో హిందూమహమ్మదీయైక్యతని సూచించే రహస్యం ఇమిడే వుంటుంది అనుకున్నాను. ఎవర్నడిగినా చెప్పలేదు.

“ఏవి ఏవి?” అంటూ వీరావేశంతో సాంబ్రాణి కుంపట్లు పట్టుగుని పరుగు పెడుతున్నారు. తొక్కే వాళ్లను హెచ్చరిస్తున్నారు. నిప్పులగుండంలో వరవళ్లు తొక్కుతున్నారు పీర్లనుపట్టుకుని.

“సహస్ర శీర్షాపురుషః సహస్రాక్షః సహస్ర పాద్” అని అవధాన్లుగారన్నట్టు దృశ్యం. తనపక్క నున్నది సత్యమ్మో సలీమాబీయో అవధానో అఖ్తారు శాయిబో గాడీవాలాయో గంగాభగీరథో ఎవరూ గమనించడంలేదు. పరదాలకు పట్టుదలలకు అక్కడ స్థలంలేదు. ఆ షాబీగారబ్బాయి పేషాబ్ తో అచ్చమాంబగారి జెబ్బరాసుకోవడంగాని, బేగు భయ్యాగారి బీడీపొగ భూతేశ్వర శర్మగారిని ఉక్కిరి బిక్కిరి చెయ్యడంగాని, ఎవరూ ఖాతరు చెయ్యడంలేదు. ‘కాఫిరకాకుబ్ ఫరక్ నహీ, కుఛ పహచాకీనహీ. సబే ఏక్ హీ అల్లాకే బచ్చాహై!’ అన్న పరమసత్యాన్ని ఎలుగెత్తి చాటుతున్నాయి డప్పులు. వెయ్యి గాంధిమహాత్ములు,లక్షజిన్నాలు, జీవితాలు ధారపోసి సమకూర్చలేని సర్వసోదర భావం అంది.

“హిందు ఒంకో ఇధర్ జానా నహీ బహాకీ జావో” ఓపాటు పాడించింది ఓబీ మన భక్తురాలు లక్ష్మీదేవిని.

“ఇ హిందూభీ అగయే జావ్ జావ్ బహాకీజావ్” మరోతోపు తోసింది. ఇంకోబీ చిన్న పిల్లని.